www.ninadam.in
# నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
EVENING 6 PM
డిజిటల్ ఎడిషన్
శనివారం మే 02 2026
ninadam.in

## తెలంగాణలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు గడువు పెంపు

**హైదరాబాద్, మే 02(నినాదం):**
ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు గడువును తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఫీజు గడువును ఈ నెల 4వ తేదీ వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ రెగ్యులర్, ఫెయిలైన విద్యార్థులు ఎల్లుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫీజును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే లేట్ ఫీజును రూ.3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మే 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరగనున్నాయి. పరీక్షలు రెండు సెషన్‌లలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయి. మే 22 నుంచి 25వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.




## బతుకమ్మ కుంటలో చెరువులేదని కోర్టుకు వెళ్లిన సుధాకర్ రెడ్డి.. స్పందించిన హైడ్రా కమిషనర్

- సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం పదెకరాల చెరువు ఉందన్న రంగనాథ్
- భూమికి తానే యజమానిని అని, అక్కడ వ్యవసాయం చేశానని చెబుతున్నారన్న కమిషనర్
- చెరువులో ఉన్న భూమికి పట్టాలు ఎలా వస్తాయని ప్రశ్న


02

## ఎల్లుండి తెలంగాణ కేబినెట్ భేటీ!

**హైదరాబాద్, మే 02(నినాదం):**
ఎల్లుండి తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రి మండలి సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోబోతోంది. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, రైతుల అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే మరికాసేపట్లో ప్రభుత్వ అధికారుల సంఘం నేతలతో సీఎం భేటీ కాబోతున్నారు. దీంతో ఎల్లుండి జరగబోయే కేబినెట్ భేటీలో ప్రభుత్వ ఉద్యోగులకు భారీ తీపి కబురు ఉండబోతోందా అనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.




## దుమ్ముగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### యువత, పేదల విద్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి ఉ మంత్రి పొంగులేటి

**దుమ్ముగూడెం మే 02(నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం దుమ్ముగూడెం మండలంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, పేదల విద్యాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మొదటగా మండలంలోని ములకపాడు గ్రామంలో మినీ ఇండోర్ స్టేడియం మరియు 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక వసతులు పెంపొందించడం ద్వారా యువతలో ప్రతిభను వెలికి తీయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ స్టేడియం నిర్మాణంతో స్థానిక క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, పోటీ స్థాయి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగడానికి ఇది బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి పెద్ద నల్లబెల్లి గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్"కు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆధునిక సౌకర్యాలతో, ఉత్తమ విద్యా ప్రమాణాలతో ఈ విద్యాసంస్థను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. గ్రామీణ అలాగే పేద విద్యార్థులకు నగర స్థాయి విద్య అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని
02

# సంపన్న అమ్మాయిలే టార్గెట్

- ఇన్‌స్టా వేదికగా వలపు వల, ట్రాప్ చేసి లక్షల్లో వసూళ్లు, ఇద్దరు కేడీల్లో ఒకరి అరెస్ట్



**హైదరాబాద్, మే 02(నినాదం):**
ఇన్‌స్టాగ్రామ్ వేదికగా యువతులను, ముఖ్యంగా సంపన్న కుటుంబాలకు చెందిన అమ్మాయిలను మాయమాటలతో ట్రాప్ చేసి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న ముఠా గుట్టును జూబ్లీహిల్స్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న అర్జున్, అతని సోదరుడు రాజీవ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో అర్జున్, రాజీవ్‌ను ప్రధాన సూత్రధారులుగా గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన ప్రొఫైల్‌ను మెయింటెన్ చేస్తూ అమ్మాయిలను బుట్టలో వేసుకోవడం నిందితుల ప్లాన్ అని పోలీసులు చెప్పారు. ఇప్పటికే పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ మోసాల్లో రాజీవ్ క్రియాశీలకంగా వ్యవహరించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. పరారీలో ఉన్న రాజీవ్‌ను పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బెంగళూరులో పట్టుకున్నారు. నిందితులు యువతులను ట్రాప్ చేయడానికి ఒక పక్కా ప్లాన్ ప్రకారం వ్యవహరించేవారని పోలీసులు తెలిపారు.
02

## గవర్నర్‌తో నూతన డీజీపీ సీ.వీ ఆనంద్ భేటీ



**హైదరాబాద్, మే 02(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు స్వీకరించిన సి.వి.ఆనంద్ శనివారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కు ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టినందుకు సి.వి.ఆనంద్‌ను గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిద్దరి మధ్య కాసేపు అధికారిక చర్చలు జరిగాయి. కాగా డీజీపీగా శివధర్ రెడ్డి పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో నూతన డీజీపీగా సీవీ ఆనంద్ ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు నిన్న ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం



**సిద్దిపేట, మే 02(నినాదం):**
రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట
02

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన


- ప్రదర్శనను ప్రారంభించిన అమిత్ షా



**జమ్మూ, మే 02(నినాదం):**
క్రీస్తు పూర్వానికి చెందిన గౌతమ బుద్ధుని పవిత్ర భౌతిక అవశేషాలు... ప్రజల సందర్శనార్థం లద్దాఖ్‌లో కొలువుదీరాయి. ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రస్తుత సిద్ధార్థనగర్ ప్రాంతంలో నేపాల్ సరిహద్దుకు సమీపంలో 1898లో లభించిన తథాగత బుద్ధుని అవశేషాలను ఇటీవల లేహ్ ప్రాంతానికి తరలించారు. ఈ బుద్ధ అవశేషాలను విలియమ్ క్లాక్స్‌టన్ పెప్పె అనే బ్రిటిష్ జమీందారు ఒక పురాతన స్తూపంలో కనుగొన్నాడు.
02

## ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ కోవర్ట్

- ఆస్తులు పెంచుకోవడంపైనే రేవంత్ రెడ్డి శ్రద్ధ చూపిస్తున్నారన్న అర్వింద్
- ఇరిగేషన్ శాఖలో కేసీఆర్ మనుషులనే ఉద్యోగులుగా కొనసాగిస్తున్నారని విమర్శ
- కాళేశ్వరం కంటే ఉత్తమ్ శాఖలో ఎక్కువ అవినీతి జరుగుతోందని ఆరోపణ



**నిజామాబాద్ మే 02(నినాదం):**
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గ్యాస్ ధరల పెరుగుదలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలను 'పిల్ల చేష్టలు'గా అభివర్ణించారు. కనీసం దుస్తులు, చెప్పులు కూడా సరిగా వేసుకోవడం తెలియని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష నేతగా ఉండటం
02

# అమ్మలా పరిణితి చెందుతానంటే ఎగతాళి చేశారు

- రాష్ట్రంలో అన్ని వర్గాల రక్షణే తమ పార్టీ ధ్యేయమన్న కవిత
- తాము అధికారంలోకి వస్తే పూర్తి ఉచిత విద్యను అందిస్తామని హామీ
- ప్రతి వ్యక్తికి నాణ్యమైన వైద్యం అందిస్తామన్న కవిత
- ఇకపై తెలంగాణ జాగృతి ఎన్జీవోగా పని చేస్తుందన్న కవిత
- తెలంగాణ ఉద్యమకారుల కోసం లక్ష సూపర్ న్యూమరికల్ ఉద్యోగాలను క్రియేట్ చేస్తామని హామీ
- రేవంత్ ఇక్కడ ఉన్నా.. సిమ్ కార్డు ఢిల్లీలో ఉంటుందని ఎద్దేవా

### జెన్ జీ లక్ష్యంగా టీఆర్ఎస్ ముందుకు వెళుతుంది.. కాంగ్రెస్‌ను గద్దె దించుతాం

**హైదరాబాద్, మే 02(నినాదం):**
తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త రాజకీయ శక్తిగా 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)ను ఆవిష్కరిస్తూ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడిన ఆమె, రాష్ట్రంలోని అన్ని వర్గాల రక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలకు 'అమ్మలా' ఆలోచించే హృదయం లేదని కవిత విమర్శించారు. "నేను అమ్మలా పరిణితి చెందుతానని అంటే చాలా మంది ఎగతాళి



చేశారు. కానీ అమ్మలా లాలించి పాలన చేసినప్పుడే ప్రజలకు అసలైన న్యాయం జరుగుతుంది" అని ఆమె స్పష్టం చేశారు. సామాన్యుడి ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేసిన కవిత, తమ పార్టీ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు పూర్తి ఉచిత విద్యను అందిస్తామని, దీనికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తమ వద్ద సిద్ధంగా ఉందని వెల్లడించారు. తమ ప్రభుత్వం వస్తే... క్యాన్సర్ వంటి మహమ్మారి సోకితే నిరుపేదలు ప్రాణాలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎంత ఖర్చైనా సరే ప్రభుత్వమే భరించి ప్రతి బిడ్డకు నాణ్యమైన వైద్యం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద
02

## ఫోన్ ట్యాప్ చేసిన వారే విమర్శలు చేస్తే ఎలా

- బిఆర్ఎస్‌కు ఎమ్మెల్యే దానం కౌంటర్



**హైదరాబాద్, మే 02(నినాదం):**
ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఫోన్ ట్యాపం అంటూ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. గతంలో జరిగిన ఫోన్ ట్యాప్ వ్యవహారంపై సమాధానం చెప్పాలన్నారు. కానీ దానికి సమ్మాదనం చెప్పకుండా బురదజల్లడం సరికాదన్నారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని దానం నాగేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. . ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో
02

## మందుబాబులకు షాక్.. తెలంగాణలో భారీగా పెరగనున్న మద్యం ధరలు!

- తెలంగాణలో మద్యం ధరలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు
- ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు పెంపు అవకాశం
- పెరిగిన ఉత్పత్తి వ్యయంతో కంపెనీల నుంచి వస్తున్న ఒత్తిడి
- ధరల నిర్ధారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు
- ఈ పెంపుతో ప్రభుత్వానికి ఏటా రూ.3000 కోట్ల అదనపు ఆదాయం అంచనా

**హైదరాబాద్, మే 02(నినాదం):**
తెలంగాణలో మద్యం ప్రియులకు త్వరలో షాక్ తగలబోతోంది. రాష్ట్రంలో మద్యం ధరలను పెంచేందుకు ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. పెరిగిన ఉత్పత్తి వ్యయం, డిస్టలరీల నుంచి వస్తున్న ఒత్తిళ్ల నేపథ్యంలో ఈ నెలలోనే కొత్త ధరలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ పెంపు అమలైతే ప్రీమియం బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.100 వరకు భారం పడొచ్చని అంచనా. గత ఏడాది కాలంగా మద్యం తయారీ కంపెనీలు ధరల పెంపు కోసం




ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడం, ముడిసరుకుల రవాణా
02

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

- సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత
- ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**నెల్లూరు, మే 02(నినాదం):**
పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ




భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల
02

## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

- కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయమే సుప్రీం

02



నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
EVENING 6 PM
02
డిజిటల్ ఎడిషన్
శనివారం మే 02 2026
ninadam.in

# రేపు నీట్-యూజీ పరీక్ష

- పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు
- పరీక్ష కేంద్రాల వద్ద అమలులో బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్
- 100 మీటర్ల దూరంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్ల మూసివేత




**హైదరాబాద్, మే 02(నినాదం):** దేశవ్యాప్తంగా రేపు జరగనున్న నీట్-యూజీ పరీక్షకు ఎన్టీఏ అధికారులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. నీట్ పరీక్ష నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్‌లోని 163 సెక్షన్ అమలులో ఉంటుంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరీక్ష కేంద్రాల వద్ద ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సెక్షన్ 163 అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఒక పబ్లిక్ నోటీసు విడుదల చేశారు. ఈ నోటీసు ప్రకారం, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకన్నా ఎక్కువమంది గుమికూడటం నిషిద్ధం. పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను మూసివేయాలి. పరీక్ష సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా జరిగే ఈ పరీక్షకు సుమారు 22.79 లక్షలమందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నారు. రేపు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ పరీక్ష కోసం విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం మూసివేస్తారు. ఆదివారం కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నందున విద్యార్థులు అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఎన్టీఏ ఒక అడ్వైజరీ జారీ చేసింది. అడ్మిట్ కార్డు, ఫొటో గ్రాఫ్ తడిచిపోకుండా ట్రాన్స్‌పరెంట్ పౌచ్‌లు ఉపయోగించాలని సూచించింది.

## అమెరికా, ఇరాన్ యుద్ధం ముగిసినట్టేనా

**వాషింగ్టన్, మే 02(నినాదం):** ఇరాన్-అమెరికా యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్టు ప్రకటించారు. ఈ మేరకు ఆయన అమెరికా చట్టసభ సభ్యులకు శుక్రవారం ఒక లేఖ ద్వారా సమాచారాన్ని పంపారు. యుద్ధాన్ని కొనసాగించడానికి కాంగ్రెస్ అనుమతి తప్పనిసరి అనే వివాదానికి స్వస్తి పలకడమే ఈ ప్రకటన వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని నివేదికలు రాసుకొచ్చాయి. అమెరికా చట్టాల ప్రకారం.. కాంగ్రెస్ ఆమోదం లేకుండా సైనిక చర్యలు చేపట్టినప్పుడు, 60 రోజుల గడువు లోపు ఆ ఆపరేషన్లను నిలిపివేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇరాన్‌తో యుద్ధం ప్రారంభించి 60 రోజులు ముగుస్తుండడంతో వైట్ హౌస్ ఒక వినూత్న చట్టపరమైన వాదనను తెరపైకి తెచ్చింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ కుదిరినందున, యుద్ధం ముగిసినట్లేనని, కాబట్టి ఆ 60 రోజుల నిబంధన ఇక వర్తించదని ట్రంప్ ప్రభుత్వం పేర్కొంది. అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 7నే కాల్పుల విరమణ ఒప్పందాలు జరిగాయని.. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ఎలాంటి కాల్పులు జరగలేదని ట్రంప్ తెలిపారు. అందుకే ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ ఘర్షణలు ఇప్పుడు ముగిశాయని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అయితే, యుద్ధం ముగిసిందని చెబుతున్నప్పటికీ స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ వద్ద అమెరికా సైనిక దిగ్బంధనం ఇంకా కొనసాగుతూనే ఉన్నట్టు తెలుస్తోంది.



## రఘురామకృష్ణరాజుపై మంద కృష్ణ మాదిగ విమర్శలు

**ఆకివీడు రామాలయం స్థల వివాదంపై మందకృష్ణ అసహనం**



**పశ్చిమ గోదావరి మే 02(నినాదం):** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులోని రామాలయం స్థల వివాదంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రంగా స్పందించారు. ఈ వివాదంలో స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. అభివృద్ధి పేరుతో బలహీన వర్గాలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఈ అంశం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణలో ఉన్న నేపథ్యంలో, మందకృష్ణ మాదిగ ఆచితూచి స్పందించారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాతే తమ తదుపరి కార్యాచరణను, పూర్తిస్థాయి స్పందనను తెలియజేస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే, వెనుకబడిన వర్గాల ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించేది లేదని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వ విజయంలో తమ వంతు పాత్ర ఉందని అన్నారు. రఘురామ వైఖరి వల్ల ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రఘురామ ప్రవర్తన వల్ల ప్రభుత్వానికి కీడు జరుగుతుందని, ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని ఆయన వెల్లడించారు.

## టీచర్లు... మీరు సూపర్... సోషల్ మీడియాలో ప్రశంసలు

**కరీంనగర్, మే 2, (న్యూస్ పల్స్)** గొప్పగా సౌకర్యాలు కల్పించినప్పటికీ.. ఉచితంగానే అన్ని ఇస్తున్నప్పటికీ చాలామంది ప్రభుత్వ పాఠశాలలో చదవడానికి ఆసక్తిని చూపించడం లేదు.. వేలకు వేలు పెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో చదవడానికి మాత్రమే ఇష్టపడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సక్రమంగా బోధించరని.. ఉపాధ్యాయులలో జవాబుదారితనం ఉండదని.. దీనివల్ల తమ పిల్లల భవిష్యత్తు ఆగమవుతుందని చాలామంది తల్లిదండ్రులు ఆలోచిస్తారు. అందువల్లే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు కాకుండా.. ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తుంటారు. కొంతకాలంగా ప్రభుత్వం పాఠశాలల మీద ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఫలితాలు, డ్రాప్ అవుట్ల మీద ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నది. ఫలితాలు సరిగ్గా రాకపోతే ఉపాధ్యాయులకు నోటీసులు పంపిస్తున్నది. వారి నుంచి వివరణ కూడా కోరుతున్నది. డ్రాప్ అవుట్లు అధికంగా ఉంటే ఆ పాఠశాలలను తొలగించి.. అక్కడ విద్యార్థులను సమీప పాఠశాలల్లో చేర్పిస్తున్నది. ఇది ఒక రకంగా ఉపాధ్యాయులకు ఇబ్బందికరమైన పరిణామం.. విధులు నిర్వహిస్తున్న పాఠశాల మూసివేతకు గురైతే.. ఉపాధ్యాయులకు దూరం వెళ్లాల్సి ఉంటుంది. అది ఒక రకంగా వారికి ప్రయాస. అందువల్లే డ్రాప్ అవుట్లను తగ్గించడానికి.. ఫలితాలను పెంచడానికి ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు. కాకపోతే ఈ స్టోరీలో ఉపాధ్యాయులు చూపించిన ప్రయత్నం పూర్తి విభిన్నం.. పైగా 10 ఫలితాలు విడుదలైన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి పరిధిలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల ఉంది. టెన్త్ వరకు ఉన్నప్పటికీ.. విద్యార్థులు అంతగా చేరలేదు. ఒకే ఒక విద్యార్థి ఇక్కడ టెన్త్ చదువుతున్నాడు. అతడు కూడా సక్రమంగా పాఠశాలకు రావడం లేదు. ఆ విద్యార్థి పేరు గుంటి మధు. అతడు ఎంతకీ పాఠశాలకు రాకపోవడంతో ఉపాధ్యాయుల్లో భయం పట్టుకుంది. ఒకవేళ అతడు గనక ఫెయిల్ అయితే పరిస్థితి తారు మారవుతుంది.. అందువల్లే ఉపాధ్యాయులే నడుం బిగించారు. విద్యార్థికి బదులుగా వారే పాఠశాల నుంచి అతని ఇంటికి వెళ్లారు. ప్రతిరోజు పాటలు చెప్పడం మొదలుపెట్టారు.. పట్టువదలని విక్రమార్కుల మాదిరిగా అతడిని పాస్ చేయించారు.. మధు 429 మార్కులతో పదో తరగతి పాస్ అయ్యాడు. అతడు పాస్ కావడంతో జీరో పర్సెంట్ రాలేదని ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. 10 ఫలితాలను ఈసారి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రముఖంగా తీసుకుంది.. ఫలితాల సాధనలో విఫలమైన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అందువల్లే మల్లాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు నేరుగా విద్యార్థికి ఇంటికి వెళ్లారు. అతనికి పాఠాలు చెప్పి పాస్ చేయించారు.. అతడు పదవ తరగతి పాస్ కావడంతో ఉపాధ్యాయులకు ఉపశమనం లభించింది. లేకుంటే పరిస్థితి మరో విధంగా ఉండేది.

## అమ్మలా పరిణితి చెందుతానంటే ఎగతాళి చేశారు

ప్రాణాలు విడుస్తుండటం తనను కలచివేసిందని కవిత అన్నారు. ధాన్యం ఎగుమతి కోసం ప్రత్యేక కమిటీ వేసి రైతులకు మద్దతు ధరతో పాటు ఆత్మగౌరవం కల్పిస్తామన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 18-45 ఏళ్ల యువతకు వారి ఐడియాలజీ ఆధారంగా రూ. 2 లక్షల నుంచి రూ. 20 కోట్ల వరకు రుణాలు ఇస్తామని ప్రకటించారు. సచివాలయం వంటి భారీ కట్టడాల్లో వికలాంగుల కోసం కనీసం ర్యాంప్‌లు, ప్రత్యేక టాయిలెట్లు లేకపోవడం దారుణమన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. తెలంగాణ జాగృతి సంస్థ ఇకపై ఎన్జీవోగా పనిచేస్తుందని, తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెన్ జీ యువతే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ప్రస్తుత ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే తమ పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకునే క్రమంలో లక్ష సూపర్ న్యూమరికల్ ఉద్యోగాలను క్రియేట్ చేస్తామని కవిత హామీ ఇచ్చారు. అలాగే 'పాంచజన్యం' పేరుతో ప్రజల్లోకి వెళ్తామని, సర్వోదయ తెలంగాణే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎంతటి పెద్ద జబ్బు చేసినా పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యను పూర్తిగా ఉచితంగా అందించడమే తమ విధానమని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రైతులు ధాన్యం కుప్పలపైనే ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వస్తే రైతులకు ధాన్యం అమ్ముకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడ ఉన్నా, ఆయన సిమ్ కార్డు మాత్రం ఢిల్లీలో ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని... మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లు, ఓవర్ సీస్ స్కాలర్‌షిప్‌ల గురించి సీఎం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సెక్రటేరియట్‌లో దివ్యాంగుల కోసం కనీస సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. సాధారణ పరిస్థితుల్లో 800 రోజులు, బోనస్ రోజులు కలిపితే మరో 1000 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని.. ఈ వెయ్యి రోజులు కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతామని కవిత ప్రకటించారు. కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తామని చెప్పారు.

## రైతు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ఋణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. శనివారం కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్‌లో మూగజీవాలకు నీరు, గ్రాసం దొరక్క జీవాలను మేపడానికి ఎక్కడికో వెళ్తుండేవారని.. కానీ కొండపోచమ్మ , మల్లన్నసాగర్ ప్రాజెక్టుతో నీరు, గ్రాసం కోసం వేరేవాళ్లు ఇప్పుడు మన దగ్గరకు వస్తున్నారని చెప్పుకొచ్చారు. జీవాలకు నట్టల మందు కూడా ఇవ్వడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చేతకావట్లేదని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలకు రెక్కలు రాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములను కోనేవారు, చూసేవారు లేరని హరీశ్‌రావు విమర్శించారు.

## లేహ్‌లో బుద్ధుని అవశేషాల ప్రదర్శన

అవశేషాల్లో అస్థికలతోపాటు 1500 విలువైన రాళ్లు, బంగారు ఆభరణాలు కూడా ఉన్నాయి. వీటిని గత సంవత్సరం భారత్‌కు అందజేశారు. తాజాగా లేహ్ ప్రాంతంలోని జీవేత్సల్‌లో 2569వ బుద్ధ పూర్ణిమ సంబరాల సందర్భంగా ఈ అవశేషాల ప్రదర్శనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం ప్రారంభించారు.

## ఫోన్ ట్యాప్ చేసిన వారే విమర్శలు చేస్తే ఎలా

ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు. ఎవరినీ వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టాలని ఈ ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. శనివారంహైదరాబాద్‌లో దానం నాగేందర్ మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజానాయకుడు.. ఆయన ప్రజల్లో ఉంటారని.. సందర్భాన్ని బట్టి బయటకు వస్తారని చెప్పుకొచ్చారు. కవిత కలలు కనాలి కానీ కబుర్లు చెప్పొద్దని ఎద్దేవా చేశారు. సొంత తండ్రిని విమర్శించడం ఆమెకు తగదని హితవు పలికారు. తల్లిదండ్రులను గౌరవించలేని వాళ్లు ఏం మనుషులని ప్రశ్నించారు. కవిత తన ఇంటి సమస్యను బయటకు తీసుకువస్తోందని అన్నారు. ఆమె రాజకీయంగా మాట్లాడాలి కానీ సొంత తండ్రిని విమర్శించడం ఏంటి? అని మండిపడ్డారు. కేసీఆర్‌ను కవిత డీ మోరల్ చేస్తూ.. పెద్దాయనను ఇబ్బంది పెట్టడం తగదని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

- గత కొంతకాలంగా పవన్ కు అనారోగ్య సమస్యలు
- ఇటీవలే హైదరాబాద్‌లో శస్త్రచికిత్స
- హైదరాబాద్‌లోని పవన్ నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన చంద్రబాబు
- శస్త్రచికిత్స నేపథ్యంలో తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచన
- తన నివాసానికి వచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్



**హైదరాబాద్, మే 02(నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చంద్రబాబు జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని పవన్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు సమావేశమై రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై క్లుప్తంగా చర్చించుకున్నట్లు సమాచారం. తన ఆరోగ్యం గురించి తెలుసుకునేందుకు స్వయంగా నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రికార్డు స్థాయికి తెలంగాణ ఆదాయం

**ఏప్రిల్‌లో 35% వృద్ధి దూసుకుపోయిన జీఎస్టీ వసూళ్లు!**

**హైదరాబాద్ మే 02(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. 2026 ఏప్రిల్ నెలలో రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అత్యధిక వసూళ్లను నమోదు చేస్తూ చరిత్ర సృష్టించింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జీఎస్టీ (ఊ్రు) వసూళ్లలో 35 శాతం భారీ వృద్ధి నమోదైనట్లు వాణిజ్య పన్నుల కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్టీ చరిత్రలోనే అత్యధికంరాష్ట్రానికి ఏప్రిల్ 2026లో ఏకంగా రూ. 4,621 కోట్ల జీఎస్టీ ఆదాయం వచ్చింది. గత ఏడాది ఇదే నెలలో ఈ మొత్తం రూ. 3,433 కోట్లుగా ఉండగా, ఇప్పుడు అదనంగా రూ. 1,188 కోట్లు వసూలైంది. జీఎస్టీ వ్యవస్థ అమలులోకి వచ్చినప్పటి నుండి ఒక నెలలో ఈ స్థాయిలో ఆదాయం రావడం ఇదే మొదటిసారి. వరుస విజయాలు: గత నాలుగు నెలలుగా తెలంగాణ జీఎస్టీ ఆదాయం స్థిరంగా రూ. 4,000 కోట్లకు పైగానే నమోదవుతోంది. మొత్తం ఆదాయం: జీఎస్టీతో పాటు పెట్రోల్, మద్యంపై వ్యాట్ (ఎంయ), వృత్తి పన్నులను కలుపుకుని మొత్తం రూ. 7,570 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి చేరింది. దేశంలోనే రెండో స్థానం: పన్ను వసూళ్ల వృద్ధి రేటులో కర్ణాటక తర్వాత తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచి తన ఆర్థిక సత్తాను చాటింది.

## బతుకమ్మ కుంటలో చెరువులేదని కోర్టుకు వెళ్లిన సుధాకర్ రెడ్డి.. స్పందించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, మే 02(నినాదం):** బతుకమ్మకుంటలో అసలు చెరువులేదని బీఆర్ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి కోర్టుకు వెళ్లారని, కానీ సర్వే ఆఫ్ ఇండియా ప్రకారం అక్కడ పదేకరాల్లో చెరువు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించడంపై ఎడ్ల సుధాకర్ రెడ్డి కోర్టుకు వెళ్లారు. దీనిపై రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ, చెరువు భూమికి తానే యజమానిని అని, అక్కడ వ్యవసాయం కూడా చేశామని సుధాకర్ రెడ్డి చెబుతున్నారని తెలిపారు. కానీ అసలు చెరువులో ఉన్న భూమికి పట్టాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. చెరువును పూడ్చి కూడా వ్యవసాయం చేయవచ్చని అన్నారు. అలా చేసినంత మాత్రాన చెరువుకు యజమాని అయిపోరు కదా అని వ్యాఖ్యానించారు. చెరువు ఉన్న ప్రాంతంలో నిరుపేదలు ఉంటే వారిని ఖాళీ చేయించి, వారికి డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని అన్నారు. ఇందుకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉందని తెలిపారు.

## సుప్రీంలో మమతా బెనర్జీకి చుక్కెదురు

**న్యూఢిల్లీ, మే 02(నినాదం):** సుప్రీంకోర్టులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఓట్ల లెక్కింపులో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు నడుచుకోవాల్సిందేనని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై టీఎంసీ నేతలు నమ్మకం ఉంచాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే ఎలక్షన్ కమిషన్ నియమించడాన్ని సవాలు చేస్తూ టీఎంసీ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు కొట్టివేసింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును టీఎంసీ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. టీఎంసీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ పి.ఎస్. నరసింహ, జయమాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం తాజాగా విచారించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తప్పనిసరిగా తమకు వ్యతిరేకంగా వెళ్తారనే టీఎంసీ వాదన సరికాదని ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులపై విశ్వాసం ఉంచాలని సూచించింది. పర్యవేక్షకులుగా కేవలం కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రమే నియమిస్తూ ఈసీ జారీ చేసిన సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా లేదని పేర్కొంది. ఓట్ల లెక్కింపు సమయంలో అక్కడ టీఎంసీ ప్రతినిధులు కూడా ఉంటారని వివరించింది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని కేవలం ఒకే వర్గం నుంచి ఎంచుకునే వెసులుబాటు ఎలక్షన్ కమిషన్‌కు ఉందని పేర్కొంది. టీఎంసీ పిటిషన్‌పై తదుపరి ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది. ఏప్రిల్ 13 నాటి ఆ సర్క్యులరే అమలవుతుందని స్పష్టం చేసింది.

## దుమ్ముగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ప్రతి జిల్లాకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. స్థానిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, క్రీడల రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఇదే పర్యటనలో సీతారాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని మంత్రి, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. అలాగే చింతగొప్ప గ్రామంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, స్థానిక సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంపన్న అమ్మాయిలే టార్గెట్

ఇన్‌స్టాగ్రామ్‌లో ఖరీదైన కార్లు, బ్రాండెడ్ దుస్తులు, విలాసవంతమైన హోటల్స్‌లో దిగిన రీల్స్, ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసేవారని అన్నారు. తాము కూడా పెద్ద ధనవంతులమని యువతులను నమ్మించేవారని చెప్పారు. హైదరాబాద్‌లోని విలాసవంతమైన ప్రాంతాలైన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లలో నివసించే సంపన్న కుటుంబాల పిల్లలను ఈ నిందితులు ప్రధానంగా లక్ష్యంగా చేసుకునేవారని వెల్లడించారు. అమ్మాయిలను పరిచయం చేసుకున్న కొద్దిరోజులకే ప్రేమ నటిస్తూ, పెళ్లి చేసుకుంటామని నమ్మబలికేవారని అన్నారు. యువతుల నమ్మకాన్ని పొందిన తర్వాత అసలు పని మొదలుపెట్టేవారని తెలిపారు. సాన్నిహిత్యం పెరిగిన తర్వాత అమ్మాయిల వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు సేకరించి, వాటిని అడ్డం పెట్టుకుని భయపెట్టడం, అత్యవసరాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసేవారని పోలీసులు వెల్లడించారు. నిందితులు దాదాపు 10 మందికి పైగా యువతులను ఇదే తరహాలో ట్రాప్ చేసినట్లు గుర్తించారు. ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తెను కూడా ప్రేమ పేరుతో వేధించి, బ్లాక్‌మెయిల్ చేస్తూ సుమారు రూ. 13 లక్షల నగదును వసూల్ చేశారని పోలీసులు తెలిపారు. నిందితుడు అర్జున్‌పై కేవలం జూబ్లీహిల్స్‌లోనే కాకుండా, నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యా యని అన్నారు. నిందితులను సమగ్రంగా విచారించేందుకు జూబ్లీహిల్స్ పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. వీరు ఇంకా ఎంతమంది దగ్గర డబ్బులు వసూలు చేశారు?, ఈ ముఠాలో ఇంకా ఎవరైనా సభ్యులు ఉన్నారా?, వీరు వసూలు చేసిన సొమ్మును ఏం చేశారు? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. రాజీవ్‌ను బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి, అర్జున్‌తో కలిపి విచారించే అవకాశం ఉంది.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ కోవర్ట్

సిగ్గుచేటంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన తర్వాత ప్రజాక్షేమం కంటే తన కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని అర్వింద్ ఆరోపించారు. రేవంత్ పాలనలో రాష్ట్రానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని ఆయన విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు 'కోవర్ట్' అని సంబోధిస్తూ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని శాఖల కంటే సివిల్ సప్లై శాఖలోనే భారీగా అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కూడా కేసీఆర్ మనుషులనే ఉద్యోగులుగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కంటే ఉత్తమ్ శాఖలో జరుగుతున్న అవినీతి పెద్దదని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అక్రమాల విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని రక్షించేందుకు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

## మందుబాబులకు షాక్.. తెలంగాణలో భారీగా పెరగనున్న మద్యం ధరలు!

ఖర్చులు, బాటిళ్ల తయారీకి వినియోగించే గ్యాస్ ధరలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రతిపాదనలను పక్కన పెట్టింది. అయితే, ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు కంపెనీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ధరల నిర్ధారణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎక్సైజ్ శాఖ ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వచ్చే వారం తొలిసారి సమావేశమై, వివిధ బ్రాండ్ల ధరల పెంపుపై కంపెనీలు సమర్పించిన ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించనుంది. అయితే, ధరలను భారీగా పెంచితే సామాన్యుల నుంచి వ్యతిరేకత వస్తుందని, గ్రామాల్లో అక్రమ గుడుంబా తయారీ పెరిగే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మధ్యేమార్గంగా ధరలను సవరించాలని యోచిస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం.. సాధారణ బ్రాండ్ల ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్లపై రూ.100, ఖరీదైన బ్రాండ్లపై రూ.120 వరకు పెరిగే అవకాశం ఉంది. ఈ ధరల పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాకు నెలకు అదనంగా రూ.250 కోట్లు, ఏడాదికి సుమారు రూ.3,000 కోట్ల ఆదాయం సమకూరుతుందని ఎక్సైజ్ అధికారులు లెక్కలు వేస్తున్నారు. సాధారణంగా ప్రతి రెండేళ్లకోసారి ధరలను సవరించే ఆనవాయితీ ఉండగా.. 2023 మే నెలలో గత ప్రభుత్వం ధరలు పెంచింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు కంపెనీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

## పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు




వేంకటేశ్వరస్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్యనాయుడు సూచించారు.

EVENING 6 PM
03
నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
డిజిటల్ ఎడిషన్
శనివారం మే 02 2026
ninadam.in

# హర్ముజ్ జలసంధింపై కొత్త నియమాలు

- పూర్తిగా మా ఆధీనంలోనే ఉండేలా చర్యలు
- ఇస్లామిక్ రివెల్యూష్యనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన



**టెహ్రాన్, మే 02(నినాదం):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ కీలక ప్రకటన చేసింది. చమురు సరఫరాలో కీలక మార్గమైన హోర్ముజ్ జలసంధిపై కొత్త సముద్ర నియమాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేసే ఉద్దేశంతో ఐఆర్‌జీసీ కొత్త నిబంధనలను అమలు చేయనున్నట్టు ఇరాన్ ప్రభుత్వ మీడియా పేర్కొంది. అరేబియా గల్ఫ్, హోర్ముజ్ జలసంధి మీదుగా విస్తరించి ఉన్న దాదాపు 2 వేల కిలోమీటర్ల ఇరాన్ తీర ప్రాంతంపై తమ పర్యవేక్షణ ఉంటుందని ఐఆర్‌జీసీ నావికా దళ కమాండర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ మార్గంలో రవాణాపై త్వరలోనే కొత్త నిబంధనలను అమలు చేస్తామని తెలిపారు. తమ చర్యలు ఇరాన్ ప్రజలకు గర్వకారణంగా ఉ ంటాయన్నారు. సముద్ర భద్రతను బలోపేతం చేయడం, విదేశీ జోక్యాన్ని తగ్గించడం, ప్రాంతీయ నియంత్రణను పెంచడం, వాణిజ్య మార్గాలను తమ ఆధీనంలో ఉంచడమే ఆ నిబంధనల లక్ష్యాలని తెలిపారు. హోర్ముజ్ జలాలు భద్రత, అభివృద్ధికి మూలంగా మారాలని తాము కోరుకుంటున్నట్టు ఐఆర్‌జీసీ పేర్కొంది . కాగా, 'పర్షియన్ గల్ఫ్ కేవలం నీలి జలాల కేంద్రం మాత్రమే కాదు. అది మన గుర్తింపు. మన నాగరికతలో ఒక భాగం. ప్రపంచ దేశాల మధ్య అనుసంధాన కేంద్రం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలక మార్గం' అని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్న విదేశీ బలగాలకు ఇది ఓ హెచ్చరికగా చూడాలి. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి విషయంలో కొత్త అధ్యాయం మొదలుకానుందని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఐఆర్‌జీసీ నౌకాదళ విభాగం కీలక ప్రకటన చేసింది. పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధిలోని కీలక సముద్ర మార్గాలపై తమ నియంత్రణను బలోపేతం చేయాలనుకుంటున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన సమీకరణాలు, నిబంధనలు సిద్ధమయ్యాయని.. సుప్రీం లీడర్ ఆదేశాలకు అనుగుణంగా వాటిని అమలుచేస్తామని వెల్లడించింది. ఇరాన్ ప్రజల శక్తిసామర్థ్యాలు, గొప్పతనానికి ప్రతీకగా, జీవనోపాధి, ప్రాంతీయ భద్రతకు ఆధారంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఐఆర్‌జీసీ నౌకాదళం ఓ ప్రకటన చేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా 'ప్రెస్ టీవీ' తెలిపింది. మరోవైపు.. హర్మూజ్‌లో అమెరికా తన దిగ్బంధనాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 42 నౌకలను అడ్డుకున్నామని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇటీవల పర్షియన్ గల్ఫ్ దినోత్సవం సందర్భంగా హర్మూజ్ జలసంధికి సంబంధించి ఇరాన్ సుప్రీం లీడర్ ఓ సమగ్ర వ్యూహాత్మక ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కీలక జలమార్గంపై ఇరాన్ అధికారం, నిర్వహణ అంశా లను అందులో ప్రస్తావిం చారు. జలసంధి నుంచి వచ్చే ఆదాయాన్ని ఇరాన్ రియాల్స్‌లో వసూలు చేయడం, ఇరాన్‌పై ఆంక్షలు విధించిన, దురాగతాలకు పాల్పడిన దేశాల నౌకలు పరిహారం చెల్లించేలా చూడటం, నౌకల రాకపోకలను మా సైనికులే నియం త్రించేలా చూడ టం వంటివి ప్రణాళికలో ఉన్నాయి.

# ఇరాన్ ప్రతిపాదనలు నచ్చలేదు

- మరోమారు మెలిక పెట్టిన ట్రంప్



**వాషింగ్టన్, మే 02(నినాదం):** పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ శాంతి చర్చల విషయంలో మాత్రం పూర్తి స్పష్టత రావడం లేదు. అమెరికా, ఇరాన్‌ల మధ్య ఒప్పందం విషయంలో విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాకిస్థాన్ ద్వారా ఇరాన్ పంపించిన ప్రతిపాదన తనకు నచ్చలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఇరాన్ ప్రతిపాదన అంగీకరించదగిన స్థాయిలో లేదు. ఒప్పందం సాధ్యమవుతుందో లేదో చెప్పడం కష్టం' అని ట్రంప్ తాజాగా పేర్కొన్నారు. దీంతో ఇరాన్-అమెరికా మధ్య చర్చలు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నట్టు అర్థమవుతోంది. తమ దేశంపై ఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలని, నౌకా దిగ్బంధనం తొలగించాలని ఇరాన్ అడుగుతోంది. అలాగే అణు కార్యక్రమం గురించి ఇప్పటికప్పుడు ఒక ఒప్పందానికి రాకూడదని భావిస్తోంది. అయితే అమెరికా మాత్రం తమ డిమాండ్లను నెరవేరిస్తేనే చర్చలపై ముందుకు వెళ్లాలని అనుకుంటోంది అణు కార్యక్రమం విషయంలో పూర్లి స్పష్టత కావాలని, అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని , అప్పటివరకు నౌకా దిగ్బంధన కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు అనిశ్చితిలో పడ్డాయి. 'ఒప్పందం కుదరకపోతే ఇతర మార్గాలను కూడా పరిశీలించాల్సి వస్తుంది' అని ట్రంప్ తాజాగా హెచ్చరించారు. సైనిక చర్యలకు దిగే అవకాశాలున్నాయని సంకేతాలు ఇచ్చారు.

# ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

- సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దు
- అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచన



**అమరావతి , మే 02(నినాదం):** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ ఙమంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక కరెంట్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఉత్పత్తి , సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దన్నారు. శనివారం విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో ఎక్కడా కరెంట్ కోతలు ఉ ండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉ ష్ణోగ్రతలతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు.

# కల్తీ లేని కల్లు విక్రయం..

## గీతా కార్మికుడు బాలరాజ్ గౌడ్ సొంతం.

- గత ప్రభుత్వం పంచిన ఈత మొక్కలను భద్రంగా పెంచిన గీతా కార్మికుడు,
- నేడు పెద్దవైన చెట్లకు స్వచ్ఛమైన కల్లు ను గీస్తున్న బాలరాజ్ గౌడ్.
- అంతారం గ్రామంలో అంతా ఇదే చర్చ.












**నారాయణపేట ప్రతినిధి మే 1 (నినాదం):** నేటి ప్రస్తుత సమాజంలో ఏది తినాలన్నా ఏది తాగాలన్న కల్తీ మయమే, మందుబాబులకు ప్రియమైనది లిక్కర్ అట్టి లిక్కర్ కూడా కల్తీమయం కావడంతో కాస్త రూట్ మార్చి ఈ ఎండాకాలంలో ఆరోగ్యానికి ఈతకల్లు సరైనదని చాలామంది నారాయణపేట జిల్లాలో కల్లు తాగడానికి మొగ్గు చూపుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో నారాయణపేట మండలం అంతారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలరాజ్ గౌడ్ తన రెండు ఎకరాల పొలంలో వెయ్యి ఈత మొక్కలను గత ఐదేళ్ల క్రితం నాటగా ఇప్పుడివి ఏపుగా రావడంతో స్వచ్ఛమైన కల్తీ లేని ఈత కల్లును కల్లు ప్రియులకు అందించడమే నా లక్ష్యం అని బాల్ రాజ్ గౌడ్ తెలిపారు. లాభపేక్ష లేకుండానే సరసమైన ధరలకు అమ్ముతున్నట్లు తెలిపాడు. ఇంకా వివరాల్లోకి వెళితే గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ గీతా కార్మికుల కోసం వారి అభ్యున్నతి కోసం, గీతా కార్మికుల కులవృత్తి ఉనికి కోల్పోతున్న తరుణంలో మనుగడ సాగించేందుకై ఆనాటి ప్రభుత్వం, కేసీఆర్ గీతా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు ఈత వనాలను పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టి అట్టి కుటుంబాలకు ఈత మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని మహా యజ్ఞం లా చేపట్టారు. ఈత చెట్ల ద్వారా స్వచ్ఛమైన నీరా, కల్లు సేకరించి విక్రయించి ఉపాధి పొందాలని సదుద్దేశంతో శ్రీకారం చుట్టారు. ఆనాడు అలా మొదలైంది. నారాయణపేట మండలం అంతారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలరాజ్ గౌడ్, కు 1000 ఈత మొక్కలను ప్రభుత్వం అందించగా అప్పటి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అప్పటి ఎక్సైజ్ శాఖ అధికారుల ప్రోత్సాహంతో మొక్కలను నాటినట్లు బాలరాజ్ గౌడ్ తెలిపారు. వీటిని సంరక్షించుకోవడానికి ప్రతి మొక్కకు ఐదు రూపాయల చొప్పున ఉపాధి హామీ పథకం ద్వారా మూడు సంవత్సరాలు ఇచ్చినట్టు తెలిపారు. తన రెండు ఎకరాల పొలంలో వాటిని సంరక్షిస్తూ వచ్చాడని తెలిపారు. నేడు ఆ మొక్కలే పెద్ద వనంగా మారాయని ఆనందం వ్యక్తం చేశాడు. రోజుకు 30 చెట్ల నుండి 50 చెట్ల వరకు స్వచ్ఛమైన కల్లు ను సేకరించి ప్రజలకు అందిద్దామనే సదుద్దేశంతో అతి తక్కువ ధరకే అందిస్తున్నట్లు గీతా కార్మికుడు బాల్ రాజ్ గౌడ్ తెలిపారు.

# పుట్టపర్తి దశ మార్చనున్న డీఆర్‌డీవో..

# రూ.15,000 కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం

- శ్రీసత్యసాయి జిల్లాలో రూ.15,000 కోట్లతో డీఆర్‌డీవో భారీ ప్రాజెక్ట్
- పుట్టపర్తిలో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు
- ఈ నెల 15న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపనకు సన్నాహాలు
- రక్షణ, ఏరోస్పేస్ హబ్‌గా వేగంగా మారుతున్న శ్రీసత్యసాయి జిల్లా
- బెంగళూరుకు సమీపంగా ఉండటంతో జిల్లాకు పెరుగుతున్న ప్రాధాన్యత




**శ్రీసత్యసాయి మే 02(నినాదం):** ఏపీలో ఏరోస్పేస్, రక్షణ రంగం పరుగులు పెట్టనుంది. రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్ట్ రాబోతోంది. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏకంగా రూ.15,000 కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డీఆర్‌డీవో (రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ) ముందుకు వచ్చింది. ఈ నెల 15న సీఎం చంద్రబాబు ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు రాకతో శ్రీసత్యసాయి జిల్లా దేశ రక్షణ రంగ పటంలో కీలక స్థానాన్ని సంపాదించనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) మోడల్ యుద్ధ విమానాలను తయారు చేయనున్నారు. దేశీయంగా, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించే ఈ విమానాలను భారత వైమానిక దళం, నౌకాదళం కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న సుఖోయ్ ఎస్‌యూ-30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా వీటిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 600 ఎకరాల భూమిని డీఆర్‌డీవోకు కేటాయించింది. భవిష్యత్ అవసరాల కోసం మరో 400 ఎకరాలను కూడా అందుబాటులో ఉంచింది. నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి, 2029 నాటికి మొదటి నమూనాను సిద్ధం చేయాలని, 2035 నాటికి పూర్తిస్థాయిలో విమానాల ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**ఏరోస్పేస్ హబ్‌గా శ్రీసత్యసాయి జిల్లా**

ఈ ఒక్క ప్రాజెక్టుతోనే కాకుండా శ్రీసత్యసాయి జిల్లా క్రమంగా ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఇప్పటికే పాలసముద్రం వద్ద రూ.500 కోట్ల పెట్టుబడితో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే మడకశిరలో కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.2,500 కోట్ల వ్యయంతో వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్‌ను నిర్మించనుంది. ఇప్పుడు డీఆర్‌డీవో ప్రాజెక్టు కూడా తోడవడంతో జిల్లా పారిశ్రామిక స్వరూపం పూర్తిగా మారిపోనుంది. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉండటం పరిశ్రమల ఏర్పాటుకు కలిసివస్తోంది. బెంగళూరు చుట్టుపక్కల రక్షణ రంగ విస్తరణకు అవకాశాలు తగ్గడంతో కంపెనీలన్నీ శ్రీసత్యసాయి జిల్లా వైపు చూస్తున్నాయి. జిల్లాలోని పుట్టపర్తిలో విమానాశ్రయం అందుబాటులో ఉండటం కూడా ఈ ప్రాజెక్టులకు అదనపు బలంగా మారింది. ఈ పరిణామాలతో రానున్న రోజుల్లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతానికి రావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అర్ధరాత్ర యువకుడిపై దాడి

- ప్రాణాలు పోయేలా కొట్టి పడేసిన దుండగులు
- ఆస్పత్రిలో ప్రాణాపాయ స్థితిలో యువకుడికి చికిత్స

**వనపర్తి, మే 02(నినాదం):** వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి దారుణ ఘటన జరిగింది. శివ (27 ) అనే యువకుడిపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి, ఆయన కాళ్లు, చేతులను విరగొట్టి, తల పగలగొట్టి ఇంటి ముందు పడవేశారు. ఈ సంఘటన గ్రామంలో కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు.. అర్ధరాత్రి సమయంలో కొందరు వ్యక్తులు యువకుడిని బయటకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. అనంతరం గాయాలతో ఉన్న శివను ఇంటి ముందు వదిలి వెళ్లిపోయారు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే గాయపడిన యువకుడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శివ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దుండగుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువకుడిపై దాడికి గల కారణాలపై అన్ని కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. గ్రామంలో ఈ ఘటనతో భయాందోళనలు నెలకొన్నాయి. పోలీసులు త్వరగా నిందితులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

- ఐపిఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్ ముఠాల ఆటకట్టు




**హైదరాబాద్, మే 02(నినాదం):** ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పెట్టుబడి స్కామ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏప్రిల్ నెలలోనే 184 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను తొలగించగా.. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో 801 ఫేక్ యాడ్స్‌ను గుర్తించారు. అమాయకులను టార్గెట్ చేసి వారిని బెట్టింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వైపు మళ్లించే ప్రొఫైల్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఐపీఎల్ పేరుతో అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహించే ఈ ప్రొఫైల్స్ ద్వారా యువతను ఆకర్షించి మోసం చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిరంతర సైబర్ పెట్రోలింగ్‌లో భాగంగా ఇప్పటివరకు 427 సోషల్ మీడియా ప్రొఫైల్స్‌ను, 1,903 పెయిడ్ ప్రమోషనల్ అడ్వటంల్గ÷జ్‌మెంట్లను గుర్తించి తొలగించారు. ఈ ప్రొ్గ÷ల్స్‌తో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఇప్పటికే 6 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అక్రమ డబ్బు మార్గాలపై దృష్టి సారించిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# వాట్సాప్ వేదికగా వైద్య సేవలు - ఏపీ ప్రభుత్వ సరికొత్త అడుగు

- మనమిత్ర సేవలను అందుబాటులోకి తెచ్చిన ఏపీ ప్రభుత్వం
- డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా కీలక నిర్ణయం
- వాట్సాప్ ద్వారా వైద్య సేవలను, సమాచారాన్ని సులభంగా పొందే అవకాశం

**అమరావతి , మే 02(నినాదం):** ప్రజలకు, వైద్యులకు ఆరోగ్య సేవలను మరింత సులభతరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ సేవల విస్తరణలో భాగంగా... ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) సేవలను 'మనమిత్ర' వాట్సాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. ఇకపై ప్రజలు మరియు వైద్యులు తమ మొబైల్ నుంచి 9552300009 వాట్సాప్ నంబర్‌కు "హాయ్" లేదా "ఎఱ" అని మెసేజ్ పంపి.. తదనంతరం వచ్చే మెనూలో 'ఆరోగ్య శాఖ' ఆప్షన్‌ను ఎంచుకుని ఈ సేవలను సులభంగా పొందవచ్చు. ఈ సరికొత్త విధానం ద్వారా వైద్యులు తమ రిజిస్ట్రేషన్ వివరాలు, దరఖాస్తుల స్థితిగతులు, రాబోయే సీఎమ్‌ఈ (ఐవీజు) కార్యక్రమాలు, క్రెడిట్ పాయింట్ల సమాచారాన్ని అరచేతిలోనే తెలుసుకోవచ్చు. అలాగే, సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఓపీ సేవలు, బ్లడ్ బ్యాంక్ లలో రక్త లభ్యతతో పాటు ఆసుపత్రులలో మందులు, శస్త్రచికిత్సకు అవసరమైన సామగ్రి అందుబాటులో ఉందో లేదో ఇట్టే ఆరా తీయవచ్చు. వైద్యులకు, రోగులకు ఒకే వేదికపై అత్యవసర సమాచారాన్ని అందిస్తూ, పౌరసేవలను మరింత చేరువ చేసే దిశగా ఏపీ ప్రభుత్వం వేసిన ఈ అడుగు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# వివాహం జరిగి 2 నెలలు కూడా కాలేదు.. నవదంపతుల ఆత్మహత్య

- హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో విషాద ఘటన
- మార్చి 8వ తేదీన వివాహం చేసుకున్న కార్తీక్, మంజుల
- ఉరివేసుకుని భర్త, విషం తాగి భార్య బలవన్మరణం



**హైదరాబాద్ మే 02(నినాదం):** హైదరాబాద్‌లో నవదంపతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. పెళ్లి చేసుకుని రెండు నెలలు కూడా తిరగకముందే ఆత్మహత్య చేసుకున్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఈ విషాద సంఘటన జరిగింది. కూకట్‌పల్లిలో ఉంటున్న కార్తీక్, మంజుల గత మార్చి 8వ తేదీన వివాహం చేసుకున్నారు. అయితే ఏమయిందో కానీ భర్త కార్తీక్ ఉరివేసుకోగా, భార్య మంజుల విషం తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈరోజు ఉదయం వారు ఉన్న ఇంటి తలుపు ఎంతసేపటికీ తీయకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు వెళ్ళి చూశారు. భార్యాభర్తలు విగతజీవులుగా పడి ఉండటాన్ని గమనించారు. వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారి మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
శనివారం మే 02 2026 ninadam.in
EVENING 6 PM
04
డిజిటల్ ఎడిషన్



# వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట..

## - రైతులకు అండగా అనేక సంక్షేమ పథకాలు
## - భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**భూపాలపల్లి ప్రతినిధి, మే 02(నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుంది అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం దండగ కాదు పండగ అని భావించేలా రైతులకు అండగా నిలబడుతున్నామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక వ్యవసాయ ప్రోత్సాహక పథకాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. జిల్లాలో 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిస్తామని తెలిపారు. సాదా బైనామా భూములకు కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు పట్టాలిస్తే రైతు కంట ఆనందం వెల్లివిరుస్తుందని పేదలు దున్నుకునే భూములకు పట్టాలు ఇచ్చేందుకు సీఎం అంగీకరించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నట్లయితే అటువాటికి శాశ్వత భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 12 కోట్లతో ఎమ్మారై, 3.40 కోట్లతో సిటీ స్కాన్, 40 లక్షలతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 165 రకాల పరీక్షలు చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మిస్తున్నామని, అలాగే 50 కోట్లతో ఏటీసీ భవనం నిర్మించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు కచ్చితంగా జిల్లాను అభివృద్ధి చేయాలని అభివృద్ధిలో మనందరం పోటీ పడాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం నేతన్న భద్రత భీమా క్రింద ఇద్దరికి 10 లక్షలు పంపిణీ చేశారు. అలాగే దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య , అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విజన్ - 2047.. ప్రభుత్వం ముందు పలు సవాళ్లు..!

- !రైతుల అవగాహన పెరగాలి..!
- పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, రైతుల మధ్య సమన్వయం పెరగాలి..!

*వాతావరణ మార్పులకు తట్టుకునే విత్తనాభివృద్ధి అవసరం..!నాణ్యత, పారదర్శకత, నమ్మకం కీలకం..!రైతు చేతిలో నాణ్యమైన విత్తనం ఉంటేనే పంట బాగుంటుంది..!పంట బాగుంటేనే రైతు బాగుంటాడు..!రైతు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుంది..!*




**హైదరాబాద్, మే 2 (నినాదం):**

**విజన్ 2047 కేవలం లక్ష్యం కాదు.. రాష్ట్ర భవిష్యత్తుపై సామూహిక బాధ్యత..!**

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగాలనుకుంటున్న ఈ దశలో 'విజన్ 2047' ఒక సాధారణ ప్రభుత్వ ప్రణాళిక కాదు..ఇది భవిష్యత్తు తెలంగాణకు రూపకల్పన. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ల నాటికి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో రూపొందిన ఈ విజన్‌లో వ్యవసాయ రంగానికి, ముఖ్యంగా విత్తన రంగానికి కీలక స్థానం ఉంది. ఇప్పటికే సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరు తెచ్చుకున్న తెలంగాణను గ్లోబల్ సీడ్ క్యాపిటల్ గా తీర్చిదిద్దాలనే సంకల్పం గొప్పదైనప్పటికీ, ఆ లక్ష్యానికి వెళ్లే మార్గం అంత సులభం కాదు. అవకాశాలు ఎంత ఉన్నాయో, అంతే స్థాయిలో సవాళ్లు కూడా ముందున్నాయి.రాష్ట్ర ఏర్పాటు తర్వాత అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) ప్రభుత్వం విత్తన రంగానికి బలమైన పునాది వేసింది. తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, నిల్వ, పంపిణీ వ్యవస్థను క్రమబద్ధీకరించింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా కొత్త విత్తన రకాల అభివృద్ధి, వాతావరణ మార్పులకు తట్టుకునే హైబ్రిడ్ల రూపకల్పనలో కీలక పాత్ర పోషించింది. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు రైతులకు ఆర్థిక భరోసా ఇచ్చి, నాణ్యమైన విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించాయి. సబ్సిడీ విత్తనాల పంపిణీ, సీడ్ హబ్‌ల ఏర్పాటు వంటి చర్యలు రైతులను ఉత్పత్తిదారులుగా మార్చి ఆదాయం పెంచాయి. ఈ సమగ్ర చర్యల ఫలితంగా తెలంగాణ దేశంలో విత్తన ఉత్పత్తిలో ముందుకు దూసుకెళ్తోంది.

**నకిలీ విత్తనాల పెను సమస్య..!**

అయితే ఈ విజయ గాథకు మరో వైపు కూడా ఉంది.. నకిలీ విత్తనాల పెను సమస్య. ప్రపంచానికి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తున్న రాష్ట్రంలోనే స్థానిక రైతులు నకిలీ విత్తనాల వల్ల నష్టపోవడం ఒక పెద్ద విషాదం. ప్రతి ఏడాది పంటలు విఫలమవడం, రైతులు అప్పుల పాలవడం, నమ్మకం కోల్పోవడం వంటి పరిణామాలు ఈ సమస్య తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. 2025 అక్టోబర్ వరకు వందల క్వింటాళ్ల నకిలీ విత్తనాలు సీజ్ చేయడం, 120కి పైగా కేసుల నమోదు, 150 మందికి పైగా అరెస్టులు చేయడం.. దీన్ని బట్టి సమస్య ఎంత లోతుగా ఉందో మనకు అర్థమవుతుంది.నివారణా చర్యల దిశగా..ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే I[ప్రివెంటివ్ యాక్షన్' దిశగా ప్రభుత్వం కదులుతోంది.

## ప్రతి విత్తనాన్ని ట్రాక్ చేసే డిజిటల్ వ్యవస్థ రావాలి..!

## నకిలీ విత్తనాల కేసుల్లో విచారణ వేగవంతంగా జరగాలి..

క్షేత్రస్థాయిలో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచడం, విత్తన దుకాణాలు, గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, అనుమానాస్పద విత్తనాలను ల్యాబ్‌లకు పంపించి పరీక్షించడం వంటి చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. ముఖ్యంగా పత్తి, మిరప, సోయాబీన్ విత్తనాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. లూజు విత్తనాల విక్రయాలపై కఠినంగా నిషేధం విధించడం కూడా ఒక కీలక చర్య.ప్రత్యేక సీడ్ బిల్లుకు కసరత్తు..దేశస్థాయిలో చట్టపరంగా కూడా కట్టుదిట్టమైన మార్పులు జరుగుతున్నాయి. కేంద్రం తీసుకొచ్చిన 'సీడ్ బిల్–2025' ద్వారా ప్రతి విత్తనానికి తప్పనిసరి నమోదు, ఖీఖీ కోడ్ ఆధారిత ట్రేసబిలిటీ, భారీ జరిమానాలు, జైలు శిక్షలు వంటి నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రత్యేక సీడ్ చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. లైసెన్స్ ఉన్న కంపెనీలకే అనుమతి, ఫార్మర్–కంపెనీ ఒప్పందాలు తప్పనిసరి చేయడం, దళారుల వ్యవస్థను తగ్గించడం వంటి కీలక చర్యలు తీసుకుంటోంది.అయితే చట్టాలు ఎంత కఠినంగా ఉన్నా, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు మాత్రం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. మార్కెట్‌లో లూజు విత్తనాల విక్రయాలు కొనసాగుతున్నాయి. ఎమ్మార్పీ కంటే రెట్టింపు ధరలకు విత్తనాలు అమ్మడం, బిల్లుల్లో తక్కువ ధర చూపించడం, రైతులను షరతులతో బంధించడం వంటి అక్రమాలు జరుగుతున్నాయి. సరిహద్దు ప్రాంతాల నుంచి చౌక విత్తనాలు తెచ్చి విక్రయించడం, కొన్నిచోట్ల అధికారుల తనిఖీలు లేకపోవడం సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. అంటే సమస్య కేవలం చట్టాల లోపం కాదు.. చట్టాన్ని కఠినంగా అమలు చేయలేక పోవడం ఉంది.

**చర్యలు వేగవంతం..**

ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చర్యలు వేగవంతం చేసింది. ప్రత్యేక డ్రైవ్‌లు, కంట్రోల్ రూమ్‌లు, రైతుల ఫిర్యాదులకు తక్షణమే స్పందించడం, లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు వంటి చర్యలు కొనసాగుతున్నాయి. అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను గుర్తించే మార్గాలను తెలియజేయడం జరుగుతోంది. అయినప్పటికీ, దళారుల ప్రభావం పూర్తిగా తగ్గకపోవడం ఒక పెద్ద సవాలు. విజన్ – 2047 లక్ష్యం మాత్రమే కాదు....'గ్లోబల్ సీడ్ క్యాపిటల్' లక్ష్యం సాధించాలంటే తెలంగాణ ముందుగా తన అంతర్గత వ్యవస్థను బలోపేతం చేయాలి. నాణ్యత నియంత్రణలో రాజీ పడకూడదు. ప్రతి విత్తనాన్ని ట్రాక్ చేసే డిజిటల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. నకిలీ విత్తనాల కేసుల్లో వేగవంతమైన న్యాయ ప్రక్రియ ఉండాలి. రైతుల అవగాహన పెరగాలి. పరిశోధన సంస్థలు, పరిశ్రమలు, రైతుల మధ్య సమన్వయం పెరగాలి.

వాతావరణ మార్పులకు తట్టుకునే విత్తనాల అభివృద్ధి కూడా అత్యవసరం. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ 'సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా'గా ఎదగడం ఒక గొప్ప విజయమే. కానీ 'గ్లోబల్ సీడ్ క్యాపిటల్'గా మారాలంటే నాణ్యత, పారదర్శకత, నమ్మకం అనే మూడు సూత్రాలను కచ్చితంగా పాటించాలి. రైతు చేతిలో నాణ్యమైన విత్తనం ఉంటేనే పంట బాగుంటుంది, పంట బాగుంటేనే రైతు బాగుంటాడు.. రైతు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలపడుతుంది. అందుకే విజన్ 2047 ఒక లక్ష్యం మాత్రమే కాదు..అది తెలంగాణ భవిష్యత్తుపై ఒక సామూహిక బాధ్యత. ప్రభుత్వం, రైతులు, పరిశోధన సంస్థలు అన్నీ కలిసి పనిచేసినప్పుడే ఈ లక్ష్యం సాకారం అవుతుంది

# పోలీస్ పరేడ్ క్రమశిక్షణకు, ఆరోగ్యానికి ప్రతీక

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్





**వికారాబాద్, మే 2(నినాదం ):** జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించిన జనరల్ పరేడ్‌లో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ ను అత్యంత నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆమె ప్రసంగిస్తూ నిరంతరం విధి నిర్వహణలో ఒత్తిడికి లోనయ్యే పోలీస్ సిబ్బందికి పరేడ్ అనేది కేవలం ఒక కసరత్తు మాత్రమే కాదని, అది శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా పరేడ్‌లో పాల్గొనడం వల్ల వృత్తిపరమైన క్రమశిక్షణ అలవడుతుందని, ఇది విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు తోడ్పడుతుందని ఆమె వివరించారు. అదేవిధంగా, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, యోగా, వ్యాయామం, సమతుల ఆహారం వంటి అంశాలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. శారీరకంగా దృఢంగా, మానసికంగా ఉల్లాసంగా ఉన్న పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఆమె తెలిపారు. పరేడ్ అనంతరం ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు వృత్తిపరమైన ఇబ్బందుల గురించి ఆరా తీశారు. సిబ్బంది సంక్షేమమే తమ ప్రాధాన్యత అని పేర్కొంటూ, పోలీస్ అధికారులందరూ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఆర్ డిఎస్పి వీరేష్, ఆర్.ఐలు నాగరాజు,శ్రీశైలం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవలు శ్రేష్టం చేష్టలు వికృతం

**వికారాబాద్, మే 2(నినాదం ):**



సమాజానికి సేవా చేయాలన్న సంకల్పం గొప్పది ఆచరణలో పెడితే మరి గొప్పది. ఈ కోవకు చెందిన వ్యక్తి రత్నమోళ్ళ రవీందర్ రెడ్డి. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పులుమామిడి కి చెందిన ఆయన సమాజానికి పలు చెప్పుకొదగిన సేవలు చేశారు. విద్యార్థులకు బల్లలు, బెంచీలు, బ్యాండ్ పరికరాలు, గ్రామాల్లో బల్లల ఏర్పాటు. రోడ్లపై గుంతల్లో మట్టి వేయించడం లాంటి కార్యక్రమాలను ట్రిపుల్ఆర్ పేరుతో చేయించడం అభినందనీయ అమోగం కూడా. అయితే ఈ నేపథ్యంలో నే స్థానిక పోలీస్ స్టేషన్ కు ఎంపీ డివో కార్యాలయం వైపు ఉన్న కాళీ స్థలానికి ప్రధాన ప్రహారిని అనుకోని ఫ్రికాస్ట్ తో కొంతదూరం ప్రహారి గోడ నిర్మాణం చేశారు. అందుకు పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడి వరకు రవీందర్ రెడ్డి సేవలు అభినందనీయం. అయితే ఈ వంకతో నిత్యం పోలీస్ స్టేషన్ కు వెళ్ళి రావడం నిర్యకృత్యం. ఇందులోను తప్పేం లేదని స్వగ్రామం పులుమామిడి నుండి పోలీసు స్టేషన్ వస్తున్న ఫిర్యాదులపై ఆరాదీయడం అవసమైతే సంబంధిత ఫిర్యాదు వివరాలు ఇతరులకు చెప్పడం. ఇరు వర్గాలను రెచ్చగొట్టడం లాంటి వికృత చేష్టలు భాగులేవని దీంతో గొరంతలు కొండంతలుగా మారుతున్నాయనేది చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో మినహాయింపు ఇవ్వాలని పోలీసు స్టేషన్ ఫిర్యాదుల జోలికి వెళ్లకుండా ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా స్వగ్రామస్తులకు ఇబ్బందిగా మారిందని అంటున్నారు.

# వరంగల్‌కు మహర్దశ.. మే 10న కాకతీయ మెగా పార్క్‌ను ప్రారంభించనున్న ప్రధాని

- ఈ నెల 10న వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభం
- హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.6,000 కోట్లకు పైగా పెట్టుబడులు.. 24,400 మందికి ఉపాధి అంచనా
- 1,327 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటిగా నిర్మాణం
- 'ఫామ్ టు ఫారెన్' (5ఖీ) లక్ష్యంతో ప్రాజెక్టు రూపకల్పన



**వరంగల్ మే 2(నినాదం ):** తెలంగాణలోని వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ ఈ పార్క్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఇవాళ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. హైదరాబాద్ నుంచి ప్రధాని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయి సమీకృత టెక్స్‌టైల్ హబ్‌గా ఈ పార్కును తీర్చిదిద్దినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ పార్కు ద్వారా టెక్స్‌టైల్ తయారీ, ఉపాధి, ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ '5ఖీ' (ఫామ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారెన్) దార్శనికతకు అనుగుణంగా టెక్స్‌టైల్ విలువ గొలుసును బలోపేతం చేసేందుకు ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు వివరించారు. దాదాపు 1,327 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ పార్కు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1,695.54 కోట్లు కాగా, దీని ద్వారా రూ. 6,000 కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడులు ఖరారైనట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్కులోని 62 శాతం స్థలాన్ని యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించినట్లు తెలిపారు. ఈ మెగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత 24,400 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని అంచనా. ఇప్పటికే దాదాపు 2,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయని కిషన్ రెడ్డి తెలిపారు. అంతర్గత రోడ్లు, వీధి దీపాలు వంటి పనులు పూర్తయ్యాయని, 232 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, 12 మీణ నీటి సరఫరా వ్యవస్థ, వ్యర్థ జల శుద్ధి ప్లాంటు (జజుూ) వంటి కీలకమైన మౌలిక సదుపాయాల పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. తెలంగాణలోని వరంగల్‌తో పాటు తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యేపై షబ్బీర్ అలీ కుమారుడు పరువు నష్టం దావా

## - తనపై అసత్య ఆరోపణలు చేసి పరువు నష్టం కలిగించారన్న ఇలియాస్



**కామారెడ్డి మే 2(నినాదం ):** కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్ పరువు నష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగేలా ఎమ్మెల్యే ఆరోపణలు చేశారంటూ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో దావా వేశారు. దీనితో, ఈ నెల 20న హాజరుకావాలంటూ ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసింది. శనివారం కామారెడ్డిలో హైకోర్టు న్యాయవాది సుమంత్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేకు నోటీసులు జారీ అయినట్లు తెలిపారు. గత ఫిబ్రవరి 17, 21వ తేదీల్లో జరిగిన మీడియా సమావేశాల్లో ఇలియాస్‌పై అత్యాచార కేసులు ఉన్నాయంటూ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. అవాస్తవాలతో తన పరువుకు నష్టం కలిగించారని, ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఇలియాస్ కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. దీంతో ఈ నెల 20న హాజరుకావాలని కోర్టు నోటీసులు జారీ చేసిందని అన్నారు.

# పది ఫలితాలలో బృంగి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

## - మాజీ మంత్రి చంద్రశేఖర్

**వికారాబాద్, మే 2(నినాదం ):**



ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న బృంగీ పాఠశాల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మాజీ మంత్రి, సెక్రటరీ, కరస్పండెంట్ ఏ ప్రమీల శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా బృంగి పాఠశాల కొనసాగుతుందని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వాళ్ళు ఉన్నత స్థాయిలో ఉండాలనేది తమ లక్ష్యం అన్నారు. మారిన విద్యానుసారంగా ఈ సంవత్సరం నుండి సి బి ఎస్ సి పాఠశాలను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ తో పాటు జె ఈ ఈ, మెయిన్స్ నెట్ కోచింగ్ కూడ అందిస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా విద్యాబోధన జరుగుతుందని వివరిస్తూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.